శ్రీ విచారసాగరము

వేదాంతము

శ్రీ ర [illegible]

స్త్రీనీతిరత్నాకరము.

ఇది

శ్రీశంబరద్వీపవాసియైన

చెన్నాప్రగడ రామమూర్తిచే

రచియింపఁబడినది.

మొదటికూర్పు.

శ్రీవాణీముద్రాక్షరశాల

బెజవాడ.

1898.

[illegible] పారగ

[illegible] తరంబుగూడ సంభవించిన

పీఠిక.

ఒకనాటిరేయి నేనును పండితులగు నామిత్రులును కలిసి స్త్రీవిద్యాభ్యాసమునుగూర్చి ప్రసంగించుచుండఁగా నిచ్చటి బాలికాపాఠశాలా ప్రధానోపాధ్యాయుఁడును మన్మిత్రవర్యుఁడును నగు బ్రహ్మశ్రీ ముప్పిడి రామకృష్ణశాస్త్రిగారు నన్నుఁజేరి యిట్లని వాక్రుచ్చిరి.

చ॥ వినుమిటుమిత్రశేఖర! కవిత్వపటుత్వము నేర్చియుంటివే।
వసుమతిబాలికామణుల కందగకుందగయుక్తమైభువిన్।
దనరెడునీతిగ్రంథమొకదానినిఁ వ్రాయుమటంచుబల్కఁగా।
మనమునబొందిసంతసము మత్సఖువాంఛనుదీర్పఁ జెప్పితిన్।

కాని,

ఆ॥ వె॥ ఈశ్వరేచ్ఛచేతనిలఁబాసిమాయంబ।
సద్గుణనికురుంబశాయిమాంబ।
శోకమిడుచునుబరలోకవాసినియౌట!
చేనశించెమతివిశేషమెల్ల॥

హృదయవిదారణదారుణంబైననిట్టిదుఃఖమును బొంది కుందుచుండఁగా గోరుచుట్టుమీఁద రోకటి [illegible]చందమున మరల దుస్సహ దీర్ఘ విచారణ [illegible]ంబైన సోదరమరణంబుగూడ సంభవించిన

హేతువుచేత మదికుదురమింజేసి నాకియ్యది యసాధ్యంబని యూఱకుంటిని, కానిమరలమిత్రోత్సాహభంగంబు సేయఁజాలక నేనీగ్రంధమును వ్రాయఁబూనుకొంటిని. కాన నిందొకచోఁ బ్రమాదవశంబున,

ఆ॥ వె॥ తప్పులుండ నేనిఁ దగదిద్దిసుజనబుద్ధి।
వృద్ధికాఁగ మీరలిద్ధచరితు।
లార! కరుణఁ జూపఁగోరెద ననిశంబుఁ।
జాలఁగొలుతు మిమ్ముఁ గేలుమొగిచి॥

భీమవరము,
ది 15 జనవరి 98.

ఇట్లు, విధేయుఁడు,
చెన్నాప్రగడ రామమూర్తి.

శ్రీ ర స్తు.

స్త్రీనీతిరత్నాకరము.

క॥ శ్రీకరుఁడు సర్వశక్తుఁడు।
లోకేశుఁడు సర్వసాక్షి లోకనుతుఁడు సు।
శ్లోకుఁడు శాశ్వతుఁడైచను।
వాకల్యాణగుణు నీశు నాత్మఁదలంతున్ ॥౧॥

గురుస్తుతి.

క॥ గురునిన్ గురుతరకవితా।
పరునిన్ నందూరివంశపాథోధిసుధా।
కరునిన్ శంకరసత్కవి।
వరునిన్ హృత్కమలమందుఁ బ్రస్తుతిఁ జేతున్ ॥౨॥

దైవభక్తి.

క॥ ఎవ్వఁడొ లోకాధారుం।
డెవ్వఁడొ పరిశుద్ధుఁ డాద్యుఁ డెవ్వఁడొ యభవుం।
డెవ్వఁడొ సర్వవ్యాపకుఁ।
డెవ్వఁడొ యవ్విభుఁడె దేవుఁడెప్పుడు మనకున్ ॥3॥

క॥ వనితామణి! మదిమఱువక।
వనఘాత్ముఁడు లోకనాథుఁడైచను దేవున్।
మనమున నీవనుదినమును।
నుతింపఁగవలయు ననన్యవిశ్రుతభక్తిన్ ॥౪॥

శ్రీ[illegible]కరము.

క॥ మేనుఁ దెలియరానిసదురఁ।
బూనినతతినన్నుఁ గరుణఁ బ్రోవుమటంచున్।
మానిని! రాతిరి దేవుని।
ధ్యానము సేయంగవలయుఁ దద్దయు భక్తిన్॥ ౫॥

పతిభక్తి.

క॥ పతియే దైవసమానుఁడు।
పతియే సతతంబు భోగభాగ్యావళియా।
పతియే ధనమున్ బ్రాణము।
పతియే సకలమ్ము సుమ్ము భామలకెల్లదన్॥ ౧॥

క॥ నాతికి నిరతంబును వి।
ఖ్యాతినిఁ గలుగంగఁ జేయఁగాఁ జాలినదీ।
భూతలమున నాభరణము।
పాతివ్రత్యంబె పరమపావనమగుచున్॥ ౨॥

క॥ పతికడుఁ గురూపియైనను।
హితమతిఁ దత్సేవఁ జేయు టెప్పుడు సతికిన్।
క్షితినతులితభూషణమగు।
సితరత్నాభరణములు కాంతిహీనంబులగున్॥ ౩॥

క॥ పనినుండి వరుఁడు వచ్చిన।
వినయవినమితాంగి వగుచు వెలఁదుక! సద్భా।
షణగణముల శ్రమమాన్పుము।
పనివడి పాసుగిండ్ల పోరువ చిఱుం పడుమీ॥ ౪॥

క॥ నీపతి యెవ్వఁడైననమిత।
కోపనుఁడై తిట్టి పట్టి కొట్టిన తఱిసీ।
వోపికఁ జూపుచు లేశము।
కాపట్యముఁ జూపఁబోకు కాంతుని యెడలన్ ॥౧౦॥

క॥ ఎప్పుడు పతి చెప్పినపనిఁ।
దప్పక చేయుచును భక్తిఁ దచ్చిత్తముగా।
నొప్పుఁగ నవలంబించుచు।
నొప్పిదమగు మెప్పు జెందు మో కళ్యాణీ॥౧౧॥

క॥ పెనిమిటి దుష్టుండైనను।
వనితామణి! నీవు నీతివచనచయంబుల్।
మనమున నాటఁగఁగఁ జెప్పుము।
గొనకొని నిందించు టెవ్వుడుఁ గూడదు సుమ్మీ॥౧౨॥

క॥ లలనామణి! కల్లైననుఁ।
దలపోయకు వరుని దోషతతులను సతతం।
బలనకఁ డతులిత దుష్కృత।
ములఁ జేసిననీవు తాల్మి బోధింపవలెన్ ॥౧౩॥

క॥ పతులగు దురంగహీనులు।
సతులకుఁ దప్పకను దైవసంకల్పమునన్।
క్షితి నెప్పుడు దూషింపక।
మితిమీఱిన భక్తితోడ మెలఁగఁగవలయున్ ॥౧౪॥

ఇదిఁ గోరకు పరపురుషుల।
సుదతీమణి! వారలెంత సుందరులైనన్।

జెదరకతృణముగనెంచినఁ|
గవశాశ్వతకీర్తిఁబడఁగలుగుమజగతిన్॥౧౫॥

క॥ మగఁడిలవశ్యుండగునని|
దగమందులుమాంత్రికులొసఁగఁదగదదియొకటన్|
దెగుళులఁదెచ్చుఁబతిగనిన|
దిగనాడఁదొల్తొంటిప్రేమదృఢకోపమునన్॥౧౬॥

క॥ కాంతామణి!యెన్నఁడునీ|
కాంతుఁడుగృహమందులేనికాలమునందున్|
సంతసమందుచుఁజారుల|
కాంతాదులమేనఁబూననాశింపకుమీ॥౧౭॥

గురుభక్తి.

క॥ అరయంగవిద్యఁగఱపిన|
గురువరుఁడనతండ్రిఁబోలెగురుతరభక్తిన్|
నెరపుచుఁగృతజ్ఞతగలిగి|
తరుణీమణిమెలఁగవలయుఁదానవయంబున్॥౧౮॥

క॥ ముద్దియ!నిఖిలబుద్ధియు|
విద్యయుఁగఱపికడువేడ్క-విమలపథంబున్|
బెట్టఁగఁజూపినగురువరుఁ|
దద్దయుఁబూజించుటవరధర్మముగాదె!॥౧౯॥

సత్యము.

క॥ ధరనఖిలసుఖంబులకా|
కరమైకరముల్లసిల్లుఁగలికిరో!సత్యం|

బరయఁగనది లేకుండిన।
వరధర్మసమూహ మెల్ల వ్యర్థము గాదే॥ ౨౦॥

క॥ కావున సాధ్వీరత్నమ!।
నీవనవరతంబు సత్యనియతిగలుగుటన్।
వావిరిగఁ గోరుకొను నెడ।
భూవినుతల సద్యశంబుఁ బొందెదవు సుమీ॥ ౨౧॥

క॥ అరయన సత్యములాడుట।
దురితంబులకొలఁకఁగాన దొడరి ధరిత్రిన్।
నిరతము సత్యమె పలుకుము।
దొరకొను నిహపరసుఖములతులితములగుచున్॥ ౨౨॥

క॥ ఉల్లసిలుచు నుల్లంబునఁ।
గల్లలు కొల్లలుగఁ బలుకు గల్లరి యినయుం।
జెల్లరు నమ్మఁగ నొల్లరు।
పల్లవపాణి! పిదపనిల బ్రతికినఁ బరువే॥ ౨౩॥

క॥ హాస్యంబునకైన మఱిర।
హాస్యంబునకైనఁ గల్లలాడవలదు జం।
ద్రాస్యల వశ్యము బ్రతుకప।
హాస్యంబగు నన్నృతమాడు నతివకు నెపుడున్॥ ౨౪॥

" ఒకసారి తప్పు చేసిన।
యొకటన్ మాటాడఁబోక యొప్పుకొనుమియొ;
కబొంకినఁబో వెంటనె।
కటికి రెంతొను నుమ్మా యోగ్యత చెడుచున్॥ ౨౫॥

బంధుప్రీతి.

క॥ తలపోయఁగజననీజన।
కులుతోఁ బుట్టువులెగాక కుటిలాలక! నీ।
కిల బంధుజనములుందురు।
చెలిమి నెరపువారి మొదలఁ జిత్తములలరన్॥ ౨౬॥

క॥ అత్తామబిడ్డలెప్పుడు।
క్రొత్తడి! నినుఁగోరి మెచ్చుకొను కైవడిఁద।
చ్చిత్తమెఱిఁగి వర్తింపుము।
హత్తింపుము వారి మదుల నానందంబున్॥ ౨౭॥

క॥ బావలనన్నలపగిదిని।
దేవరులను తమ్ములట్లు తేకువతోడన్।
నీవిలనత్తను దల్లిగ।
భావించిననీకు నఖిలభాగ్యములొదవున్॥

సత్సహవాసము.

క॥ మహీన నవరంతంబును స।
త్సహవాసము సేయఁ గోరు సంతసమెసఁగన్।
మహితగుణాఢ్యుల బ్బును।
మహిళామణి! నిన్ను జనులు మన్ననసేయన్॥ ౨౯॥

క॥ జారిణులతోడ నితివి।
దూరలతో నీచసతులతో దుష్టులతో।
నాశీరత్నము లెన్నఁడుఁ।
గోరం జనదన్న చెలిమి గొంచెంబైనన్॥ ౩

శ్రీసతీరత్నాకరము.

విద్య.

క॥ ఇలవిద్యయొసఁగువినయము।
వెలయఁగవిజ్ఞానమిచ్చువిదితయశంబుల్।
బాలయిందునుగానబాలతి।
చెలువుమిగులవిద్యనభ్యసింపఁగవలయున్॥ ౩౧॥

క॥ పడతుక! పాటుపడిచదువఁ।
గడఁగుముమతినిన్నుస్వల్పకాలమెబడిలో।
నిడుదురునీతలిదండ్రులు।
పడయుటకష్టంబుపిదపఁబాసికటవిద్యన్॥ ౩౨॥

క॥ ధరనుద్యోగములొనరిం।
తురెకచెచ్చెరవిద్యనేర్చితొయ్యాలులనుచున్।
బరుసములువలుకువారిని।
నిరసించుచువిద్యలెల్లనేర్చికొనఁదగున్॥ ౩౩॥

క॥ సుదతులిలవిద్యనేర్చిన।
జదువఁగలరుపుణ్యసతులచారిత్రంబుల్।
మదిముదమందుచువారల।
పదవిననుసరింతురమ్మపాయనివేడ్కన్॥ ౩౪॥

క॥ కక్కదనంబునకును మతి।
క్కతోడవులకునఁదోడువిద్యయుఁగలుగన్।
ముగసానబట్టిన।
నిమానికముగాదె? సాధ్వికుమారీ!॥ ౩౫॥

క॥ లలితవిభూషాంబరములు।
గలిగియుఘనవిద్యలేకఁ గాలెదుకాంతా।
తిలకములుదలఁచిచూడఁగ।
బొలుపగుపరిమళములేనిపువ్వులమ్మా॥౩౬॥

క॥ చదువెఱుఁగకవిహరించెడు।
మదవతియిలభార్యయైనమగవాఁడకటా!
బ్రదుకుటకెన్నఁగమతియుట।
సదుపాయమటంచునెంచుసౌఖ్యములేమిఁగ॥౩౭॥

సద్గుణములు.

క॥ నగలున్నఁజీరలున్నను।
మగువరో!చక్కఁదనమున్నమహిళావళికిఁ।
నగఁగీర్తినొసఁగఁజాలిః।
సుగుణంబులులేకయున్నఁజూడరులోకుల్॥౩౮॥

క॥ మణిగణమయభూషణఘన।
ధనసంపదలేకయున్నఁదరుణీమణినిఁ।
గణుతింతురుచాలఁగవర।
గుణసంపదఁగలిగియున్నఁగోవిదులెల్లఁ॥౩౯॥

క॥ మానుగదైవంబిచ్చిన।
దానినిఘనమంచునెంచితానెల్లపుడుఁ।
మానిని!తృప్తివహింపన।
మానసుఖానికమందునునిజముజగతిఁ॥౪౦॥

శ్రీసీతారత్నాకరము.

చౌర్యము.

క॥ ననునెవ్వరుచూచుటలే
దని చౌర్యము సేయఁబోకుమల్లనసర్వం
బును వీక్షించుచు దైవము
వెనుకొనియుఁ జ్ఞానముమ్ము భీకరుఁడగుచున్॥

క॥ దొంగపసిఁ జేయుజనులా
యంగనఁదమఁ జేరనీయరవ్వలజగతిన్
దొంగదఁటందురుకీర్తికి
భంగము వాటిల్లుఁ జాలఁ బాపము గలుగున్॥౨॥

క॥ పరధనమొకతృణమైననుఁ
దరుణీమణి! తాకఁబోకు తగదది యొకచో
నరయమి చేఁదీసిననీ
ధరణిన పయశంబువచ్చుఁ దథ్యము సుమ్మీ॥౨౩॥

త్యాగము.

క॥ ధనవతినని గర్వింపక
యొనరింపఁగవలయు నమ్మ యువిదరో! సతతం
బును ధర్మము గహీనుల
మనుగనద్దానివలన నగు పుణ్యంబుల్॥౨౨॥
గంబొనరించిన గడు
గు పుణ్యమంచు నెట్టితలఁపుతో
ంటనుదొంగిలి
ంపజనదమ్మ దానావళులన్॥౨౫॥

క॥ వందించినసేవరైనను।
సుందరి! యుప్పొంగియున్నసొమ్ము ముఖముమీ।
ముందుఁగనీశక్తివరసి।
పొందుగధర్మంబుసేయఁబూనుము జగతిన్ ॥౪౬॥

మితవ్యయము.

క॥ కడునిడుమలఁబడినాథుఁడు।
గడియించినవిత్తమెల్లఁ గాలుచుఁబుడమిన్।
జెడువెచ్చంబులఁజేయం।
గడఁగఁజనదు దానముగఁ ముకష్టమునొందున్ ॥౪౭॥

క॥ చాలదుతేతెమ్మనివరుఁ।
జాలఁగబాధింపరాదు సంతసమెసఁగన్।
వీలెఱిఁగియున్నవట్టుక।
వాలుంగంటి! గడుపుకొనవలయుం జుమ్మీ ॥౪౮॥

క॥ ధనవతులిలధరియించెడు।
ఘనభూషణవస్త్రతతులఁ గనుఁగొనివనితా।
మణులల్లవానిఁదమకునుఁ।
గొనుమనివరులవిసికింపఁగూడదు సుమ్మీ ॥౪౯॥

క॥ అతివరో! లెస్సగఁగలదని।
యతిసంతోషంబుతోడ ననవరతంబున్।
శ్రీపినూటుకవ్యయపరచక।
మితముగ నామకొనవలయు మెలఁకువతో

అహింస.

క॥ పొలతుక! నీపాదంబున।
ములువిఱిగిననెంతశ్రమముపుట్టునొ సుమతీ।
తెలిసికొని జీవహింసల।
నిలఁజేయకు బాధలన్ని యెన్నఁగ సమముల్॥౫౧॥

క॥ ధరనాటలాడుకొని యెడ।
తరుణంబున నైన జీవతతులకు బాధల్।
బొరయింపక దయఁదలఁపుచుఁ।
దరుణీమణి యాడఁదగును జానెల్లపుడున్॥౫౨॥

క॥ పామరమతులై భువిలో।
జీమలు మొదలైన యల్పజీవుల నెపుడున్।
లేమరొ! కాళ్ళంజావఁగఁ।
బాముచునుందురకటకట! పాపము గాదే?॥౫౩॥

క॥ ఓవనితామణి! యిటువిను।
మీవనయము జీవకోటి మీఁదదయగనినన్।
వేవేగ మెతామెచ్చుచు।
దైవము ముదమందినిన్నుఁ దప్పకఁ బ్రోచున్॥౫౪॥

కోపము.

ముసద్గుణగణముల।
నుఁబాపములఁ బెంచు మహానవిరళసం।
ముఁబూవును గావునఁ।
ఁబూనఁగఁదగదది గోప్యముఁ—

క॥ పనివారలనాపనిసీ।
పనిజేయుమటంచుఁబోలతిపల్కరుఁగోపం।
బునఁబరుషంబులుపలుకక।
పనిఁగొనుమెప్పునుమంచిపలుకులతోడన్॥౫౬॥

క॥ అసువులువిసుగఁగదాసీ।
విసరంబునఁగసరినఁబసివీసంబైనన్।
వెసఁజేయరుసరసిజముఖి!।
యసూయచేఁజెడ్డదందురనిశమునిన్నున్॥౫౭॥

క॥ మగువరో!"చెలిమింజేదిడ।
నగుబలిమింబాలుపోయసలవియె?"కానన్।
దగమంచితనంబునఁబని।
జగతింగొనవలయుఁగానిచనదొంటుగతిన్॥౫౮॥

గర్వము.

క॥ ధనముంజక్కందనముం।
గనుఁగొనితగఁగ్రిందుమీఁదుఁగానకమగుడన్।
దనపాటివారులేరని।
వనితామణిగర్వమందవలవదుసుమ్మీ॥౫౯॥

క॥ సంపదగుణసంపదయునుఁ।
బెంపెసఁగఁగఁగఁజాలునట్టివినయంబునుఁ,
త్ష్ఠింఫ్రుగధరియింపకవిహా।
మితముగయత్నించుకాంతప్రేమింపన్॥

క॥ వినయవిధేయతలుగలిగి।
యనిశంబును మెలఁగుసతులనందరుభువిలో।
ఘనముగఁజూతురు నాతిరో!॥
వినుమలఁతిగఁజూచివిఱ్ఱవీగెడువారిన్॥౬౧॥

క॥ పొలుపుగనీకెంతకలిమి।
గలిగిననొక్కింతయైనగర్వపడకుమీ।
తలపోయంగఁగలిమిలే।
ములుకావడికుండలనుచుమును వినలేదే॥౬౨॥

క॥ లలితాంగి! సిరులుతిరమను।
దలఁపునగర్వింపఁబోకుదైవాజ్ఞ మెయిన్।
బలిమియుఁగలిమియుదొలఁగిన।
నిలనెకసక్కెమాడుచుందురెల్లరునిన్నున్॥౬౩॥

శరీరారోగ్యము.

క॥ కాయముగాపాడుకొనను।
పాయముజూడంగవలయుఁబాయకనీవో।
తోయజముఖి! యిదిమదిదల।
పోయఁగధర్మములలోనముఖ్యముసుమ్మీ॥౬౪॥

క॥ దినదినమునసొగిస్నానం।
బొనరింపఁగవలయునమ్మయోపికతోడన్।
మనిముగికిపోవఁగ।
నా! యటుసేయకున్నవ్యాధులుగ

క॥ నిరతము స్నానము మానక।
సరగున మఱి ముఱికి లేక చను వస్త్రంబున్।
ధరియింపవలయు సయ్యది।
కరము విలువ లేనిదైనఁ గానిమ్ము నతీ॥౬౬॥

క॥ ఎండనకను వాననకను।
మెండుగ స్నానములు జేసి మెలఁతుక! ధరణిన్।
దండిగ నాచారంబుల।
నుండిన నీదేహ మెప్పుడుండదు సుగతిన్॥౬౭॥

క॥ కలుషజలంబులు ద్రావినఁ।
గలుగును నిక్కంబు తెవులు గావున జగతిన్।
నెలతలు వడియంగట్టిన।
జలములు గ్రోలంగవలయు సౌఖ్యముకొఱకున్॥౬౮॥

క॥ "హితమౌ పదార్థమైనను।
మితముగఁ దినుమ" న్నమాట మెలఁతుక! వినవే।
మితితప్పి భుజించినచో।
క్షితిఁ గలుగుట తెవులు నీకు సిద్ధము సుమ్మీ॥౬౯॥

క॥ గడగడ నాడలాగి వడకఁగ।
పడఁతుక! తడిబట్టఁ గట్టి పనులనుఁ జేయం।
గడఁగఁగ రాదెన్నండునుఁ।
గడువడి నాడలెల్ల జెడెడు కాలము వచ్చున్

క॥ చెడుగాలి తగిలిన నాడలు।
[illegible] ములంటునన్నా చేడియ! యెవుడు[illegible]
మితముగ[illegible]

దడవాసరింపకవాకిటఁ।
బడియుండెడుకుక్కవంతఁబాపఁగవలయున్ ॥ ౨౧ ॥

శరీరకష్టము.

క॥ కష్టపడినబలమొదవుం।
గష్టపడినవ్యాధులేమికలుగకయుండున్।
గష్టపడినసుఖముగనిలఁ।
గష్టపడఁగవలయుసుఖముకలుగుటకొఱకున్ ॥ ౨౨ ॥

క॥ ధనమింతయుండదాసీ।
జనులిందరుగల్గియుండసదనముననిసీ।
పనిసేయఁగనాకేమని।
తినియుండకకష్టపడుముదీర్ఘాయువగున్ ॥ ౨౩ ॥

క॥ ఒడలలయుననుచుఁదలఁపక।
పుడమిందగఁగష్టపడినఁబొలతుకలెపుడున్।
బడయుదురెల్లసుఖంబులు।
సుమువరె: "కష్టీఫలీ" యనుచునార్యులిలన్ ॥ ౨౪ ॥

శాంతము.

క॥ ఇంతి! యఖిలధర్మంబుల।
కెంతయునొకశాంతగుణమ్మెయిమ్ముగశోభన్।
ంతతముఁదెచ్చుఁగావున।
ంతమునుఁదాల్పఁగలయుఁజానలుపుడమిన్ ॥ ౨౫ ॥
జనులొకవేళఁ।
నేరంబువారిఁజేసికుమారీ।

గోనము వమునం బ ంగరు|
మన్నైనం బేలఁ బెట్టుచు బెక్కువతోడన్ ll౨౬ll

చాడీ.

ఆ|| ఉన్నవిన్నవన్ని యొరులతోఁ జెప్పి|
కొన్ని యబద్ధములఁ గల్పించి యున్నవి జనులతో|
నన్నలన్న దెప్పెడు తమము|
లన్నింటిఁ జెప్పఁగ గూడదు సలుకనున్నైనన్ ll౨౭ll

క|| అక్కఱ మీఁదటి మాటల|
నిక్కపుమాటలను నచట నెలమి వచింపన్|
మిక్కిలి నిందలపాలయి|
గ్రక్కునఁ జెడిపోదు నీదు గౌరవ మెల్లన్ ll౨౮ll

క|| చాడీలవలన నిలఁ జేడియ!|
కీడుల నేకములు మూఁడు కీర్తి నశించున్|
చాడీ వినంగను జెప్పఁగఁ|
గూడదు పూఁబోఁడు లెప్పుడు కుతుకముతోడన్ ll౨౯ll

క|| మును బాలబోధయందున|
వనితామణి! "చాడి చెప్పవలద" ను వాక్యం|
బును జదివియుంటివల దా|
ననిశము పదిలముగ యుంచు మెప్పుడు నీమదిలోనన్ ll౩౦ll

పరోపకారము.

కష్టము కలిగిన వేళల|
మిత్రముగ నిక్కటిల్ల నతివలు జగతిన్|

జక్కఁగనుపకారంబును|
గ్రుక్కక జేయంగవలయుఁజుమ్మీపరులకున్ ||౨౧||

క|| తనువులు శాశ్వతములుగా|
వనయముఁ జేతలుదిరంబులవనీస్థలిలో|
వనితామణి! గావునసీ|
వానరిఁ పుమెపుదుపకార మోరులకు వేడుకన్ ||౨౨||

క|| లలనా! పరులిడుమలఁబడి|
పిలపించెదు సమయమందు వేగమ చనివా|
రలకుపకారముఁ జేయుమి|
యలరిమతులనీకువారలటులొనరింపన్ ||౨౩||

క|| పగవారలైనఁ దెగుళులఁ|
దగిలిపొగులుచుందురేనిఁ దరుణీ! వారిం|
దెగడక తోముపడుచు మఱి|
దగుమాటలనూఱడింపఁదగుదయతోడన్ ||౨౪||

ధైర్యము.

క|| ఇడుమలువచ్చినవేళల|
బడతుక! ధైర్యంబువిడువవలవదుసుమ్మీ|
పుడమిందగ ధైర్యంబున|
ఇడుములసగమడఁగిపోవునెంతటివైనన్ ||౨౫||

పడవచ్చినభామిను|
ట్టునధైర్యమెడలియుడలినచో

యాపదయత్యధికంబై।
చూపట్టునుగూడి రాదుసుమి లేశంబున్ ||౫౫||

బాలశిక్ష.

క॥ బిడ్డలు చేసిన నల్లరి।
యొడ్డితనం బెసఁగఁదిట్టి యెన్నండును నుఁదా।
గొడ్డునఁగొట్టినయట్టుల।
గడ్డలిగి వెలందికొట్టఁగాఁ జనదుసుమీ ||౫౬||

క॥ మాటికిబిడ్డలఁగొట్టిన।
బోటిరో! కమ్ము మోటుబారిపోవుచుమతియున్।
జేటగు నాయువు పట్లగు।
చోటులనది తాకె నేనిస్రుక్కఁగఁజేయున్ ||౫౭||

క॥ కొట్టినఁదిట్టిన మొట్టిన।
మెట్టిన బాలురకు భీతి మిక్కిలి మదులన్।
బుట్టదు తగుమాటలచే।
గట్టిగఁజెప్పంగవలయుఁగద కోనిభయమున్ ||౫౮||

వివిధధర్మములు.

క॥ ఇతరులు నీకేవిధమున।
సతతము జేయవలయునని సంతసమునసీ।
మతిఁదలఁచెదవో సతి! యా।
గతినే నితరులకు నీవు గావింపవలెన్ ||౫౯||

క॥ [illegible]సంపదఁగనఁగోని।
మితముగ[illegible] గోర్వలేమి మహాతుచ్ఛగుణం[illegible]

బతివలు! కావున వానిని।
సతతము విడువంగవలయు జాగ్రతతోడన్॥౯౧॥

క॥ నీకోరులొనరించినమే।
లేకాలమునందు మఱువకించుకయైనన్।
జేకొనివారికి నర్మిలిఁ।
బ్రాకటమతిమరల మేలువలయును సలుపన్॥౯౨॥

క॥ కడుపాఱఁగుడిచి నిలుచుచు।
నడివాకిట సిరుగుపొరుగునారులతోన।
కడవారి వీరి తప్పులు।
తడవుట దుర్గుణము సుమ్మి తరుణికి నెపుడన్॥౯౩॥

క॥ పనిలేక యొరుగిండ్లకుఁ।
జనియచ్చటఁ గూడుతోడి చానలకెపుడున్।
గొనకొని గృహకృత్యంబులు।
వినుపింపకుమమ్మ నీవు వేడుకతోడన్॥౯౪॥

క॥ పనిలేని సమయమున వా।
రిని వీరినిఁ జేరఁదీసి గృహమునకతివా।
యనుచితపుఁ గోష్ఠినుండఁగఁ।
జనదు పతివ్రతలకథలఁ జదువుము వేడ్కన్॥౯౫॥
రాకేందువదనఁ తాఁదల।
ాకిటఁ జేరి పొరుగింటివారల నెపుడున్।
కొని రార మ్మంచునఁ।
లు వేసినఁ గాదు కీడగును సుమ్మీ॥౯

క॥ పలుకన సకి ముందు నగకుము।
వెలదుక యల సవ్వ రాల్లు విధములఁ జేటౌ।
విలసా మెణి వినియొండవ।
మెలఁగుము కలకాలమిట్లు మితభాషిణివై॥౯౭॥

క॥ వికలాంగులఁ గనియుంగన।
వికవిక నవ్వంగ రాదు వెంగలి భంగిన్।
సకలములు దైవికములని।
సుకరంబుగఁ దెలిసి వారిఁ జూడుము కరుణన్॥౯౮॥

క॥ కల్యాణములాడక యెప్పుడుఁ
దాయ్యాలిబారిగింటి వారితో గుణవతివై।
నైత్యంబు కలిగి మెలఁగుము।
చయ్యానిను లోకమెల్ల సన్నుతి సేయన్॥౯౯॥

క॥ నీపుట్టినింటివారు।
దీపిత విభవయుతులైనఁ దైరవా నీవా।
దాపున కరుగక యుండుము।
నీపతి కెంతో నెప్పుడు తేఁడు నిరుపేదైనన్॥౧౦౦॥

క॥ నగలెన్ని యొడలు నిండఁగ।
నగిలించుకొనంగఁ జకట దనమాప్పదసూ।
మగువా యువిద్యై మెఱుఁగులు।
తగులము పాటింపకల్ల తద్భూషలకున్॥౧౦౧॥

~ ి పుష్పెత్రియు సకేత్రియుఁ।
మితముగ స్థిభవించు భార్యవలననే।

సతిగావున సద్గుణయుత।
మతిగల్గి నిరంతరంబు మానసగావలయుజ॥౧౦౨॥

క॥ వినుమా నినుగనుఁగొని తా।
ననుమానము మాని మానవాధముఁడడకువజ।
దనమానములఁ జూపిన చో।
జనుమా యవ్వలకు నీవు సత్వరగతితో॥౧౦౩॥

క॥ తరుణీ! యాస్త్రీ స్వపనముఁ।
బరనిందయుఁగూడ చెప్పఁ దఁబరికింపంగా।
పరగారవముఁ జెంది యోగును।
ధరనిందలపాలు సేయఁ దక్యము సుమ్మీ॥౧౦౪॥

క॥ ధరపైకి సాధుభావము।
గరుతరముగఁ జూపి లోన కత్తుకఁ గోయుజ।
వెరవు ప్రాపించు టురుకుమతులు।
తరుణీ! యదికూడ చెట్టి తరుణమునందుజ॥౧౦౫॥

క॥ అనయము వినయము వెలయఁగ।
గుణవతివై భర్త సెప్పుదఁగొ చుచు భక్తిజ।
నినుఁగన్న వారికి నెగ్గె।
కొనువారికి గీర్తి దెమ్ము కొమ్మరో! జగతిజ॥౧౦౬॥

పరుసదనముదూరకు మీ।
పరుసదనము దూరుమీవు భాషించు నెడజ।
రుపేడ బోకుము పరా।
ఎరువేడుము హృదయమందు నైన్నా

క॥ ఇలఁగలభాగ్యంబంతయుఁ।
బాలతికీవరుఁడేయటంచుఁబొందుగమదిలోఁ।
దలపోయుచుసేవింపుము।
కలకాలముజనులుమెచ్చఁగానినుఁగలికీ॥ ౧౦౮॥

క॥ సతివైయనుపమవిద్యా।
వతివైసకలసుగుణాతతివైభూరికృపా।
మతివైసంతతనయపథ।
యుతవైవెలుఁగొందుచుండుముర్వీస్థలిలోన్॥ ౧౦౯॥

క॥ పదిలంబుగఁబఠియించిన।
సుదతీమణి!దీనినీవుసుజ్ఞానమిదున్।
మదిఁదలఁచిసులభశైలిని।
ముదమునరాములకురామమూర్తిరచించెన్॥ ౧౧౦॥

సంపూర్ణము.

మితముగ

10258